| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 అత్తిపండు సాక్షిగా! ఆలివు సాక్షిగా! | వ త్తీని వ జ్జైతూన్ (1) | وَالتِّيْنِ وَالزَّيْتُوْنِ ① |
| 2 సినాయ్ పర్వతం సాక్షిగా! | వ త్వూరి సీనీన్ (2) | وَطُوْرِ سِيْنِيْنَ ② |
| 3 శాంతియుతమైన ఈ నగరం (మక్కా) సాక్షిగా! | వ హాజల్ బలదిల్ అమీన్ (3) | وَهٰذَا الْبَلَدِ الْاَمِيْنِ ③ |
| 4 నిశ్చయంగా మేము మానవుణ్ణి అత్యుత్తమమైన ఆకృతిలో సృజించాము. | లకద్ ఖలక్నల్ ఇన్సాన ఫీ అహ్సని తక్వీమ్ (4) | لَقَدْ خَلَقْنَا الْاِنْسَانَ فِيْٓ اَحْسَنِ تَقْوِيْمٍ ④ |
| 5 అటుపిమ్మట అతణ్ణి అధమాతి అధమ స్థానానికి మళ్ళించాము. | త్సుమ్మ రదద్నాహు అస్ఫల సాఫిలీన్ (5) | ثُمَّ رَدَدْنٰهُ اَسْفَلَ سٰفِلِيْنَ ⑤ |
| 6 అయితే విశ్వసించి, ఆ పైన మంచి పనులు చేసినవారికి మాత్రం ఎన్నటికీ తరగని పుణ్యఫలం ఉంది. | ఇల్ల ల్లజీన ఆమనూ వ అమిలు స్వాలిహాతి ఫ లహుమ్ అజ్రున్ గైరు మమ్నూన్ (6) | اِلَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَلَهُمْ اَجْرٌ غَيْرُ مَمْنُوْنٍ ⑥ |
| 7 మరైతే (ఓ మానవుడా!) ప్రతిఫల దినాన్ని ధిక్కరించమని ఏ వస్తువు నిన్ను పురమాయిస్తున్నది? | ఫమా యుకజ్జిబుక బఅ్దు బి ద్దీన్ (7) | فَمَا يُكَذِّبُكَ بَعْدُ بِالدِّيْنِ ⑦ |
| 8 ఏమిటి, అధికారులందరికంటే అల్లాహ్ గొప్ప అధికారి కాడా? | అ లైసల్లాహు బి అహ్కమిల్ హాకిమీన్ (8) | اَلَيْسَ اللّٰهُ بِاَحْكَمِ الْحٰكِمِيْنَ ⑧ |